PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

శనివారం 07-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 185 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083




## అవినీతి అంతం నా పంతం

- పేద విద్యార్థులకు ఉచిత ఉన్నత విద్య, ఐదు ఎకరాలలోపు రైతులకు వ్యవసాయ రుణాల మాఫీ
- ప్రజాకర్షక హామీలతోనే ఎన్నికల మేనిఫెస్టో విడుదల

తమిళనాడులో మరి కొద్ది వారాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు అన్ని పార్టీలూ చేస్తున్నాయి.

# యుద్ధాలు సమస్యల్ని పరిష్కరించవు

- సైనిక చర్యలకన్నా చర్చలు, రాజనీతే శాశ్వత పరిష్కారం
- ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్కు మోడీ ఫోన్ మధ్యప్రాచ్యం సంక్షోభంపై సంభాషణ - దౌత్యానికి రావాలని మోడీ పిలుపు



మధ్యప్రాచ్యం సంక్షోభం వేళ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్కు ప్రధాని మోడీ ఫోన్ చేశారు. యుద్ధం విషయంలో దౌత్యానికి మోడీ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఎక్స్లో మోడీ పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ హతమయ్యాడు.

## సర్పంచులకు గుర్తింపునివ్వండి



- కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల గురించి తెలియజేయండి
- బీజేపీ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంది
- ప్రధాని మోడీ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు తెలంగాణలోని గ్రామీణ స్థానిక సంస్థల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

## ఫైనల్లో భారత్ న్యూజిలాండ్తో అమీతుమీ




- సెమీస్ లో 7 పరుగులతో తేడాతో విజయం సాధించిన టీమిండియా వాంఖడేలో పరుగుల వరద
- ఇంగ్లాండ్ బౌలర్లను ఊచకోత కోసిన సంజు శాంసన్ నిర్ణీత 20 ఓవర్లలో 253 పరుగులు చేసిన భారత్
- జాకబ్ బేతేల్ సెంచరీ వృథా



## లాభాల్లో స్టాక్ మార్కెట్లు

- పశ్చిమాసియా పరిణామాలపై సానుకూల సంకేతాలు భారీగా పుంజుకున్న స్టాక్ మార్కెట్ ఒక్కరోజే దాదాపు 900 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్

## మార్కెట్లు విడుదలైన 10వ తరగతి హాల్ టికెట్లు

- వెబ్సైట్లో సులభంగా డౌన్లోడ్
- వాట్సాప్ ద్వారా కూడా హాల్ టికెట్
- మార్చి 14 నుంచి ప్రారంభం కానున్న పరీక్షలు




## తెలంగాణ మహిళలకు ఉమెన్స్ డే గిఫ్ట్

- కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం
- డ్వాక్రా మహిళల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరం ఏర్పాటు
- 30 రకాల వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితం




తెలంగాణ రాష్ట్రంలోని కోట్లాది మంది మహిళల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న డ్వాక్రా మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 46 లక్షల మంది డ్వాక్రా మహిళలకు ఈ పథకం కింద 30 రకాల అత్యవసర వైద్య పరీక్షలను పూర్తిగా ఉచితంగా చేస్తారు.

## నేడు ప్రజా పాలనపై సమీక్ష



- నేటి నుండి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ
- పలు అంశాలపై మంత్రి పొన్నం దిశా నిర్దేశం

## రాజ్యసభ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి

సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎంపీల హాజరు



కాంగ్రెస్ పార్టీ తరపున తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మను సింఘ్వీ,వేం నరేందర్రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికలఅధికారి ఉపేందర్రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. దీనికి సీఎం రేవంత్తో పాలు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. తెలంగాణ తరపున రాజ్యసభకు రెండోసారి వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నట్లు అభిషేక్ సింఘ్వీ తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, కేసీ వేణుగోపాలు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వేం నరేందర్రెడ్డి చెప్పారు.

## మూసీ పేరుతో లూటీకి సీఎం రేవంత్ ప్లాన్

- సుందరీకరణ ప్రాజెక్టు అంటూ రూ.1.5 లక్షల కోట్ల దోచే యత్నం
- పేదల ఇళ్లు కూల్చడాన్ని అడ్డుకుంటాం డెవలప్మెంట్ ప్రాంతాన్ని పరిశీలించారు.
- నాగోల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన 320 ఎంఎల్డీ సామర్థ్యం గల దేశంలోనే అతిపెద్ద సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ను సందర్శించారు.



# సంపాదకీయం

## ఇద్దరు విలన్ల మధ్య అంతిమ యుద్ధం

మిడిల్ ఈస్ట్‌లో జరుగుతున్న యుద్ధం ఇద్దరు విలన్‌ల మధ్య జరుగుతున్న క్లైమాక్స్ ఫైట్ లాంటిది. ఒక విలన్ మరణించినా, మరో విలన్ గెలిస్తే అందరూ మరో విపత్తుకు సిద్ధం కావాల్సిందే! చరిత్ర చూస్తే ఇరాన్‌లో ఖమేనీ అస్తిత్వానికి ఏర్పాట్లు చేసిందే అమెరికా. అమెరికాతో దోబూచులాడబట్టే ఖమేనీ ఎదిగాడు! డీక్లాసిఫైడ్ డాక్యుమెంట్స్ మీద గార్డియన్, బీబీసీ చేసిన రీసెర్చ్ మేరకు-- మిలిటరీ తిరుగుబాటు మళ్లీ జరగకుండా అమెరికాతో ఖమేనీ నిగూఢ ఒప్పందం చేసుకున్నాడు, ఆ మేరకు 1979లో ఇరాన్‌కు తిరిగి వచ్చి నాయకుడు కాగలిగాడు. ఇవి గ్లోబల్ పాలిటిక్స్. ఇవి మన దేశ రాజకీయాల కంటే అసహ్యంగాను ఆశ్చర్యకరంగానూ ఉంటాయి. ఇజ్రాయెల్ శత్రువైన హమాస్‌కు స్థావరాన్ని ఇచ్చి, రక్షణ కల్పించిన దేశం ఖతార్. ఇప్పుడు ఇదే ఖతార్‌పై ఇజ్రాయెల్ ఆజన్మశత్రువు ఇరాన్ దాడి చేసింది. ఇజ్రాయెల్‌కు యుద్ధ భాగస్వామి అయిన అమెరికా అదే ఇజ్రాయెల్ శత్రుదేశమైన ఖతార్‌లో తన ఎయిర్ బేస్ పెట్టుకుంది. ఇప్పుడు దాని మీద ఇరాన్ దాడి చేసింది. ఇవన్నీ గ్లోబల్ పెత్తనం కోసం రకరకాలుగా ఏర్పడే సమీకరణాలు.దీన్ని గ్లోబల్ పాలిటిక్స్‌లో భాగంగా కాక ముస్లింల మీద దాడిగా చూసేవాళ్ళు గమనించాల్సింది ఏమిటంటే, అమెరికా--ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్ జరిపిన దాడులన్నీ ముస్లిం దేశాలైన ఖతార్, బహ్రెయిన్, దుబాయ్‌లపైనే! 1965లో ఖమేనీ ఇరాక్‌లో తల దాచుకుంటే అక్కడి నుంచి వెళ్ళగొట్టింది ఇంకో అమెరికా వ్యతిరేక ముస్లిం నాయకుడు సద్దాం హుస్సేన్. సద్దాం హుస్సేన్ తరిమేస్తే ఖమేనీ తలదాచుకున్న దేశం ఫ్రాన్స్. అలా ఒక సెక్యులర్ దేశం మాత్రమే ఖమేనీకి గూడు కల్పించింది. ఖమేనీకి బతకడానికి సెక్యులర్ దేశం కావాలి, పాలించడానికి మాత్రం మత ఛాందసదేశం కావాలి.అలానే గమనిస్తే-- ప్రపంచంలో ముస్లింలు అధికంగా వలస వెళ్ళిన దేశాలైన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రెండూ అమెరికా మిత్ర దేశాలే. ఎంత ద్వేషించినా ముస్లిం దేశాల నుంచి వలసపోయే వాళ్ళు సౌదీ, యూఏఈ తర్వాత ప్రాధాన్యం ఇచ్చే దేశం అమెరికానే. ప్రపంచంలో, ఒకపక్క ద్వేషిస్తూనే మరోపక్క అక్కడే సెటిల్ అవ్వాలని కలలు కనే దేశం ఏదన్నా ఉంటే అది అమెరికానే! ?ఈ ప్రపంచ పెత్తందారీ రాజకీయాలలో ఖమేనీని బలిపశువు అనుకోవటం సరికాదు. ఈ రాజకీయాలలో అతనూ ఒక ప్రధాన పాత్ర పోషించినవాడే. కుర్దులో సున్నీ ముస్లింల స్వయంప్రతిపత్తి కోసం జరిగిన తిరుగుబాటును నిర్దాక్షిణ్యంగా అణచివేసినవాడు ఖమేనీ. సెప్టెంబర్ 16, 2022న ఇరవై రెండేళ్ళ ఒక అమ్మాయిని కేవలం హిజాబ్ సరిగా వేసుకోలేదన్న కారణంగా చంపించినవాడు. పూర్తి షరియా 'లా' రూపొందించి మహిళల స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపిన ఘనుడు. 'జాన్, జిందగీ, ఆజాదీ' నినాదాలతో వెల్లువెత్తిన ప్రజా ఉద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణచివేయాలని చూసి విఫలమైనవాడు. ఒక్క సంవత్సరంలోనే ఈ తిరుగుబాటుకు సంబంధించి ఎన్నో కిడ్నాప్‌లు, అరెస్టులు, చిత్రహింసలు, హత్యలు చేయించాడు. గాజా యుద్ధంలో 75 వేల మందిని చంపడానికి ఇజ్రాయెల్‌కు రెండేళ్ళు పట్టింది. కానీ ఇరాన్ ఒక్క ఏడాదిలోనే స్వంత ప్రజలను 50 వేల మందిని చంపింది. అలాగని అక్కడ ఖమేనీని దేవుడిలా కొలిచేవాళ్ళు లేరని కాదు. ఎంత నియంతృత్వ పాలనలో అయినా ఆ నియంతను ఆరాధించే ప్రజలు ఉండనే ఉంటారు. హిట్లర్‌ను ఆరాధించిన ప్రజలూ అప్పట్లో లక్షల్లో ఉన్నారు. ఇదీ అంతే! ఇక అమెరికా విషయానికి వస్తే- ఇరాన్ ప్రజలు ఖమేనీ నిరంకుశ పాలనలో ఎన్నో అగచాట్లు పడుతున్నారన్నది ఒక కారణంగాను; ఇరాన్ వద్ద అణ్వస్త్రాలు ఉన్నాయన్నది రెండో కారణంగాను చూపించి ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై ఈ దాడి చేసింది. ఇరాన్ ప్రజల మీద అమెరికాకు ఎందుకంత గొప్ప ప్రేమ? ఒకప్పుడు 'మోస్ట్ వాంటెడ్'గా అమెరికా డిక్లేర్ చేసిన ×ూ×ూ టెర్రరిస్ట్ అహ్మద్ అల్ షరా అధ్యక్షుడిగా కొనసాగుతున్న సిరియా కూడా నిరంకుశ పాలనలోనే ఉంది. అయితే ఈ నియంతను ట్రంప్ నిస్సిగ్గుగా 'బ్యూటిఫుల్ మేన్' అని అభివర్ణించి సిరియాపై ప్రేమ కురిపిస్తున్నాడు. ఛాందసవాద ముస్లిం నియంత పాలనలో ఉన్న సౌదీ అరేబియాతోనూ అమెరికా అచ్చిక బుచ్చికలాడుతుంది. కాబట్టి అమెరికా ఈ సందర్భంగా ఇరాన్ దేశ ప్రజల ఆకాంక్షలను గమనించి వారిని ఉద్ధరించడానికి ఇదంతా చేస్తున్నదని అనుకోవడానికి ఏమీ లేదు. ఇదో సాకు మాత్రమే. ఇక ఇరాన్ చేతిలో న్యూక్లియర్ బాంబు ఉందన్నది మరో కారణం. ప్రపంచంలో న్యూక్లియర్ బాంబులు అమెరికా, ఇజ్రాయెల్ వద్ద మాత్రమే ఉండాలి, ఇంక వేరే ఏ దేశం దగ్గర ఉండొద్దూ అనేది ఏ రకమైన న్యాయ సూత్రమో తెలీదు. ఇలాంటి ప్రశ్నలను ఐక్యరాజ్యసమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు ఏవీ అడగవు. అణ్వాయుధాలే ఆందోళన అయితే-- రష్యా, నార్త్ కొరియా, ఇండియాలపై కూడా దాడి చేయాలిగా! అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ యుద్ధాన్ని ప్రపంచ ఉద్ధరణ కోసం చేస్తున్నట్టు చెప్పుకోవడంలో ఆత్మవంచన ఏమీ లేదు, కేవలం పరవంచన మాత్రమే ఉంది. ఇంతవరకు నియంతలు అన్న ఆరోపణతో అమెరికా ఆయా దేశ నాయకులను చంపేసిన తర్వాత అక్కడ ఎక్కడా స్థిరత్వం ఉన్న ప్రభుత్వం రాలేదు. కుక్కను చంపే ముందు దానిపై పిచ్చిది అన్న ముద్ర వేయాలనే సూత్రాన్ని అమెరికా నిర్మొహమాటంగా పాటిస్తుంది.ఈ ప్రపంచ రాజకీయాలలో ఒకరికి ఒకరు మిత్రులే! ఒకరికి ఒకరు శత్రువులే! ప్రజలు ఈ సామ్రాజ్యవాద, మత విస్తరణవాద రాజకీయాలను తమకు అనుకూలంగా మలచుకొని అడుగు ముందుకేస్తూ వెళ్ళాలి. అంబేద్కర్ ఈ దేశంలో దళిత రాజకీయాలు పరిచయం చేసినప్పుడు, ఇవి ఒక రాజకీయ చర్చ అని కూడా గమనించని ఈ దేశ నాయకుల మీదా, పార్టీల మీదా నమ్మకం పెట్టుకోకుండా బ్రిటిష్ వాళ్ళ దగ్గర తన ఎజెండాను చర్చకు పెట్టాకనే-- దళితులకు గాంధీ ఆలయ ప్రవేశం లాంటి రాజకీయ కార్యక్రమాలకు తావునిచ్చాడు. అంబేద్కర్‌కు బ్రిటీషర్ల మీద ఏ మాత్రం ప్రేమ లేదు. అంబేద్కర్ రాజకీయాలు ఒక దెయ్యానికీ ఇంకో దెయ్యానికీ మధ్యలో గొడవ పెట్టి లాభపడ్డాయి. ఇది రాజీపడటం కాదు. వ్యూహాత్మకంగా వ్యవహరించడం. ఎందుకంటే-- యుద్ధం ఎలాగూ దేనినీ పరిష్కరించలేదు. అలాగని ఎన్ని తరాలు పోరాటాలు చేసి, ఎన్ని యుగాల వరకు సమస్యలతో సంసారం చేయగలదు ఈ పౌర జీవితం! శత్రువును అనుకూలంగా ఉపయోగించుకోవడం, తర్వాత తగలబెట్టడం అమెరికా రాజకీయం. అలా అని ఆ శత్రువులూ అమాయకులు కాదు, వాళ్ళకు అమెరికా ఎత్తులు తెలియకా కాదు. యాసర్ అరాఫత్‌కు వ్యతిరేకంగా అమెరికా తనను పెంచి పోషించిందని హమాస్‌కూ తెలుసు. అలాగే, హమాస్ అమాయక బలి పశువు అసలే కాదు. ఇలాంటి రాజకీయాల్ని అమెరికా ఒక ఎత్తుగడగా కాక ఒక రాజీలానో, ఆత్మగౌరవ సమస్యలానో చూసి ఉంటే-- ఈ రోజు ఆ దేశం అగ్రరాజ్యం కాగలిగేది కాదు.ఇప్పుడు అమెరికా ఎత్తులు ఊహకందని స్థాయిలో ఉన్నాయి. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అనే నినాదం వెనుక అమెరికాను ఆర్థికంగా, మిలిటరీపరంగా అత్యంత సెక్యూర్డ్ పొజిషన్‌లో ఉంచే ప్రయత్నం ఉంది. రానురాను ఇది తీవ్రస్థాయికి చేరుతోంది. ఆ హోదా ఏ మాత్రం కదిలినా అమెరికా స్వీకరించే పరిస్థితిలో లేదు. నైజీరియాలో క్రిస్టియన్‌లపై బోకో హరాం అనే రాడికల్ ఇస్లాం సంస్థ ఊచకోత జరుపుతుంటే ఇదే అమెరికా అక్కడి ప్రభుత్వ తటస్థ వైఖరిని గర్హించి, తానే ముందుపడి ఆ సంస్థ స్థావరాలపై బాంబులు వేసింది. ఇలాంటివి చూసినప్పుడు- అమెరికా ప్రపంచానికి ఆపద్బాంధవుడు లాగా అనిపిస్తుంది. కానీ ఆపద్బాంధవుడికీ ఒక రాక్షస రూపం ఉంది. అది మిగతా రాక్షసులను చంపడానికి సన్నద్ధమవుతోంది.

# మూసీ పేరుతో లూటీకి సీఎం రేవంత్ ప్లాన్

హైదరాబాద్: రూ.16 వేల కోట్లతో అయ్యే మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని సీఎం రేవంత్ రెడ్డి రూ.1లక్షా 50వేల కోట్లకు పెంచి ప్రజాధనాన్ని లూటీ చేసే ప్రయత్నం చేస్తున్నాడని.. దీనిని బీఆర్ఎస్ అడ్డుకుని తీరుతుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు అని, మూసీ ప్రక్షాళన పేరుతో దోపిడీకి మేం వ్యతిరేకం అని, పేదల ఇళ్లు కూల్చడానికి వ్యతిరేమని తెలిపారు. పేదల ఇండ్లు కూల్చకుండా మూసీ సుందరీకరణ చెయ్యాలని కోరారు. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీన నది పరివాహకాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి రెండున్నరేళ్లలో హైదరాబాద్ లో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని, కట్టినట్లుగా చూపిస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు.బీఆర్ఎస్ హయాంలో చేసిన ఉప్పల్ నాగోల్ ప్రాంతంలో చేపట్టిన మూసీ మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ బాధితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై రెండున్నరేళ్ళు అయ్యింది కానీ ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీసం డీపీఆర్ కూడా తయారు చేయలేదన్నారు. ఇండ్లు కూల్చకుండా, భూములు లాక్కోకుండా తక్కువ ఖర్చుతో కేవలం రూ. 6 కోట్లతో మూసీని ఎలా సుందరీకరించవచ్చో నాగోల్ లో బీఆర్ఎస్ చేసి చూపించిందన్నారు. మూసీ నది పై మంచిరేవుల నుంచి ఘట్ కేసర్ వరకు 55కిలో మీటర్లు ఎక్స్ ప్రెస్ హైవే రూ.10వేలతో కట్టినా.. వేలకోట్ల ట్రీట్ మెంట్ ప్లాంట్లు, 2వేల కోట్ల సుందరీకరణ పనులు కలిపి మొత్తం మూసీ ప్రక్షాణలకు రూ.16వేల కోట్లు మాత్రమే అవసరం అన్నారు. మూసీపై ఎక్స్ ప్రెస్ హైవేకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే డీపీఆర్ తయారు చేశారని గుర్తు చేశారు. మూసీ నదిని శు ద్ధి చేయడం, గోదావరి నీళ్లను అనుసంధానించడం కేసీఆర్ మూసీ ప్రక్షాళన ప్లాన్ లో భాగంగా ఉండేదన్నారు. రూ.1100కోట్లతో గోదావరిని అనుసంధానించే ప్రణాళిక కేసీఆర్ కేబినెట్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆమోదించిందని గుర్తు చేశారు. 15బ్రిడ్జీలకు, దాని కింద చెక్ డ్యామ్ లు కట్టేందుకు 500కోట్లతో ఆనాడు మా కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. బుల్డోజర్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్న కాంగ్రెస్ : గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే పర్మిషన్ ఇచ్చిన ఇండ్లకు రెడ్ మార్క్ వేసి, నోటీసులు ఇవ్వకుండా అధికారులే వచ్చి అనధికారికంగా బెదిరిస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. ఉత్తర ప్రదేశ్ లో బుల్డోజర్ రాజ్యం నడుస్తున్నది అని విమర్శించే రాహుల్ గాంధీ.. మరి మీరు తెలంగాణాలో చేస్తున్నది ఏందీ? అని.. దీన్ని ఏమనాలి? ఇది బుల్డోజర్ రాజ్యం కాదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. శత్రు దేశం మీద దాడికి పోయినట్టు వేల మంది పోలీసులను పెట్టి అర్ధరాత్రి దొంగల్లాగా ఖమ్మంలో భూదాన్ భూముల్లో వెయ్యి మంది పేదల ఇండ్లు కూల్చేశారు అని, హైడ్రా చేస్తున్న అరాచకాలకైతే అంతే లేదు అని విమర్శించారు. కోహ్లిలో సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు రెడ్డికుంటలో ఉందని, ఆయన సోదరుడు తిరుపతిరెడ్డి ఇల్లు, మంత్రులు వివేక్, పొంగులేటి, కేవీపీ, పట్నం మహేందర్ రెడ్డి ఇండ్లు బఫర్ జోన్ లోనే ఉన్నా హైడ్రాకు కనపడటం లేదన్నారు. పేదల ఇల్లు కూల్చుతున్న రేవంత్ రెడ్డిని సందర్భం వచ్చినప్పుడు ఏ కుర్చీలో కూర్చుని ఎగిరిపడుతున్నాడో.. అదే కుర్చీని మడతపెట్టి కొట్టే రోజు దగ్గరలోనే ఉందన్నారు.

# సర్పంచులకు గుర్తింపునివ్వండి

**- కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల గురించి తెలియజేయండి**
**- బీజేపీ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంది**
**- ప్రధాని మోడీ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారు**
**- తెలంగాణలోని గ్రామీణ స్థానిక సంస్థల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదల**
**- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి ముందే విడుదల చేయబడ్డాయి.**

రాజ్యాంగంలోని పదకొండవ షెడ్యూల్లో పొందుపరచబడిన ఇరవై తొమ్మిది విషయాల కింద, లొకేషన్ ఆధారిత అవసరాల కోసం పంచాయతీ రాజ్ సంస్థలు/గ్రామీణ స్థానిక సంస్థలు అన్టైడ్ గ్రాంట్లను ఉపయోగించాల్సి ఉంటుంది. కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ మరియు కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ (తాగు నీరు పారిశుద్ధ్య విభాగం) చేసిన సిఫార్సులకు అనుగుణంగా గ్రామీణ స్థానిక సంస్థల అభివృద్ధి కోసం 15 వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆయా రాష్ట్రాలకు విడుదల విడుదల చేశారు. టైడ్ గ్రాంట్లను పారిశుధ్యం ఓడిఎఫ్ స్థితి నిర్వహణ వంటి ప్రాథమిక సేవలకు ఉపయోగించవచ్చు. ఇందులో గృహ వ్యర్థాల నిర్వహణ అండ్ వినియోగం, ముఖ్యంగా మానవ మల విసర్జన నిర్వహణ తాగునీటి సరఫరా, వర్షపు నీటి సేకరణ, నీటి రీసైక్లింగ్ వంటివి ఉంటాయి. గత దశాబ్ద కాలంలో, ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు స్థానిక సంస్థలకు 11,000 కోట్లకు పైగా నిధులను విడుదల చేసింది. 2015-16 నుండి 2019--20 వరకు, 5,060 కోట్లు విడుదల చేయగా, 2020--21 నుండి 2025--26 వరకు కేటాయింపులు 80 శాతం పెరిగి ?9,050 కోట్లకు చేరుకున్నాయి. అందులో 6,051 కోట్ల నిధులు జనవరి, 2026 క్షేత్ర స్థాయిలో ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేయడం వల్ల జవాబుదారీతనం మరియు పారదర్శకత మెరుగుపడుతుందని మోదీ ప్రభుత్వం గట్టిగా విశ్వసిస్తుంది. దీనికి అనుగుణంగా, గ్రామీణ స్థానిక సంస్థల అభివృద్ధికి నిధులు సకాలంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ స్థానిక సంస్థలకు ఆర్థిక సంఘం కేటాయింపుల కింద ఈ సం॥ 2026లో, తెలంగాణ రాష్ట్రం ఇప్పటివరకు 1,034.42 కోట్ల నిధులు అందుకుంది. ఈ నిధులతో రాష్ట్రంలోని 12,702 గ్రామ పంచాయతీలకు పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతుంది. ఫిబ్రవరి 5న తెలంగాణ గ్రామ పంచాయతీలకు మొదటి విడతగా 259.36 కోట్లు, ఆ తర్వాత రెండవ విడతగా 387.1 కోట్లు విడుదల చేయబడ్డాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులలో మూడవ విడత నిధులను కేంద్ర ప్రభుత్వం ఇటీవలే విడుదల చేసింది, దీని ద్వారా తెలంగాణకు 387.96 కోట్ల నిధులు విడుదలయ్యాయి. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయిన తర్వాత ఇటీవలే ఈ నిధులు విడుదల చేయబడ్డాయి. ఈ నిధులకు సంబంధించిన ఖర్చులకు వినియోగ ధృవీకరణ పత్రాలు (యుటిలైజేషన్ సర్టిఫికెట్స్) కేంద్రానికి సమర్పించిన తర్వాత మిగిలిన 2000 కోట్ల నిధులు కూడా వెంటనే విడుదల చేయబడతాయి. 15వ ఆర్థిక సంఘం సిఫారసులు ప్రకారం, గ్రామీణ స్థానిక సంస్థలకు కేటాయించిన నిధుల విషయంలో ఆర్థిక సంఘం రూపొందించిన కార్యాచరణ మార్గదర్శకాల ప్రకారం, కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రాలకు నిధులు అందిన వెంటనే, ఆయా రాష్ట్రాల ఆర్థిక శాఖలు, 10 పని దినాలలోపు ఎటువంటి కోతలు లేకుండా సంబంధిత గ్రామ పంచాయతీలన్నింటికీ ఆయా నిధులను వెంటనే బదిలీ చేయాలని ఆదేశించడమైనది.

తదనుగుణంగా,తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ కూడా ఈ నిధులను 10 పని దినాలలోపు ఆయా గ్రామ పంచాయతీలకు బదిలీ చేయాల్సి ఉంటుంది10 పని దినాలకు మించి ఏదైనా ఆలస్యం జరిగితే, రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పథకాల కోసం తీసుకున్న మార్కెట్ రుణాలు/రాష్ట్ర అభివృద్ధి రుణాలపై చెల్లిస్తున్న వడ్డీ రేటు ప్రకారం, గ్రామ పంచాయతీలకు కూడా వడ్డీతో కలిపి కేంద్ర నిధులను విడుదల చేయాల్సి ఉంటుంది. మార్గదర్శకాల ప్రకారం, ప్రతి గ్రామ పంచాయతీ నిధుల వినియోగం కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాను నిర్వహించాలి, దీనిని ఖీమా పోర్టల్లో ఒక ప్రత్యేకమైన ఏజెన్సీ కోడ్తో నమోదు చేసి పారదర్శకతతో నిధుల బదిలీ, ఖర్చు, యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ సమర్పించాల్సి ఉంది. గతంలో తెలంగాణలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ బ్యాంకు ఖాతాలను అటాచ్ చేసి, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర కార్యక్రమాల కోసం మళ్లించి గ్రామాలకు అన్యాయం చేసింది. ఫలితంగా, అనేక మంది సర్పంచ్లు తమ పదవీకాలంలో అమలు చేసిన పనులకు నిధులు అందకపోవడంతో రాజీనామా చేశారు. కొన్ని చోట్ల, సర్పంచ్లు ఆత్మహత్యలకు కూడా పాల్పడిన విషయం తెలంగాణ ప్రజలకు తెలిసిందే. గ్రామాలలో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి మరియు రామరాజ్యపు కలను సాకారం చేయడానికి క్షేత్ర స్థాయిలో గ్రామాల అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అందించిన మొత్తం నిధులలో మిగిలిన నిధులను కూడా వెంటనే బదిలీ చేసి కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీల సర్పంచులకు, వార్డు మెంబర్లకు విశ్వాసం కల్పించాల్సిందిగా కోరారు.

# తెలంగాణ మహిళలకు ఉమెన్స్ డే గిఫ్ట్

**- కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం..**
**- డ్వాక్రా మహిళల ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరం ఏర్పాటు..**
**- ఈ పథకం కింద 30 రకాల అత్యవసర వైద్య పరీక్షలను పూర్తిగా ఉచితంగా చేస్తారు.**

తెలంగాణ రాష్ట్రంలోని కోట్లాది మంది మహిళల సంక్షేమమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న డ్వాక్రా మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8వ తేదీన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 46 లక్షల మంది డ్వాక్రా మహిళలకు తెలంగాణ డయాగ్నోస్టిక్ కేంద్రాల భాగస్వామ్యంతో ఈ పరీక్షలు నిర్వహించనుండగా.. రాబోయే ఆరు నెలల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మహిళల ఆరోగ్యంపై పూర్తి అవగాహన పెంచుకోవడంతో పాటు.. వారికి ఒక శాశ్వత డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ ను రూపొందించడం ఈ కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశంగా చెప్పవచ్చు. ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం మూడు విడతల ప్రణాళికను సిద్ధం చేసింది. మొదటి విడతలో భాగంగా ప్రతి జిల్లా నుంచి ప్రాధాన్యత కలిగిన 5 మండలాలను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత రెండో విడతలో మరో 10 మండలాలను చేర్చుతారు. ఇక చివరి విడతలో రాష్ట్రంలోని మిగిలిన అన్ని మండలాల్లోని మహిళలకు స్క్రీనింగ్ పూర్తి చేసి.. వైద్య సేవలు అందిస్తారు. కేవలం మహిళలే కాకుండా.. చిన్నారుల ఆరోగ్యంపై కూడా సర్కార్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తోంది. మార్చి 6 నుంచి 26వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. ముఖ్యంగా 30 రకాల వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితం విద్యార్థుల్లో రక్తహీనత సమస్యను గుర్తించి.. వారికి అవసరమైన చికిత్స.. పౌష్టికాహార సలహాలను అందించనున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి.. జూన్ 12 వరకు చేపట్టాల్సిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను విడుదల చేశారు. దీని ప్రకారం.. సబ్ సెంటర్ల పరిధిలో బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను గుర్తించేందుకు ప్రత్యేక స్క్రీనింగ్ టెస్టులు చేపడతారు. డయాలసిస్ రోగులకు వైరల్ ఇన్ఫెక్షన్ పరీక్షలు నిర్వహించడంతో పాటు, డే-కేర్ క్యాన్సర్ సెంటర్లలో కీమోథెరపీ సేవలను మరింత మెరుగుపరుస్తారు. రాబోయే ఎండల తీవ్రతను దృష్టిలో




ఉంచుకుని, వడదెబ్బ బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అన్ని ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ (ఓఆర్ఎస్) ప్యాకెట్లు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. మే 16 నుంచి పట్టణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను పాలీక్లీనిక్స్ గా మార్చడంతో పాటు.. బస్తీలలో మొబైల్ వాహనాల ద్వారా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నారు

# మద్యం సేవించి వాహనం నడిపిన 20 మందికి రూ.1,62,500/- జరిమానా

**- ఒక వ్యక్తికి ఆరు (06) రోజుల జైలు శిక్ష**



మేకార్తి దినపత్రిక మార్చి 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, తన సిబ్బందితో కలిసి గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 20 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 20 మంది వ్యక్తులలో ఒకరికి ఆరు (06) రోజుల జైలు శిక్ష మిగతా 19 మందికి రూ. 1,62,500/- జరిమానా విధించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఒక్కొక్కరికి రూ. 5,000/- చొప్పున ముగ్గురికి రూ. 15,000/- జరిమాన విధించినారు.జైలు శిక్ష విధించిన వ్యక్తి వివరాలు తుడుం కిషోర్ , వయసు 30 సం, వృత్తి. ఆటో డ్రైవర్ , నివాసం గుడికందుల గ్రా, తోగుట మండలం సిద్దిపేట జిల్లా .ఆరు (06) రోజులు జైలు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.
రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# హనుమంతాపూర్‌లో భూమి పూజ.

**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.**



మేకార్తి దినపత్రిక మార్చి 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ
జనగామ నియోజకవర్గంలోని నర్మెట్ట మండలం హనుమంతాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పందుగ జ్యోతి రమేష్, ఉప సర్పంచ్ పూల కిరణ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతి వార్డు సభ్యులకు గుర్తింపు (ఐడెంటిఫికేషన్ కార్డులు) ఇవ్వాలని యం.పి.డి.ఓ కు వినతి పత్రం.

**- వార్డు సభ్యుల శిక్షణ శిబిరంలో వినతిపత్రం ఇస్తున్న కల్మూరి వెంకటేష్, వార్డు సభ్యులు**



మేకార్తి దినపత్రిక మార్చి 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
పానగల్ మండలం కేంద్రంలో వున్న రైతు వేదికలో నలుగోవ రోజు జరుగుతున్న వార్డు సభ్యుల శిక్షణ శిబిరంలో పానగల్ మండల యం.పి.డి.ఓ గోవిందరావు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన యం.పి.డి.ఓ.కి గ్రామపంచాయతి వార్డు సభ్యులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని బుసిరెడ్డిపల్లి గ్రామపంచాయతి వార్డు సభ్యులు కల్మూరి వెంకటేష్ ఆద్వర్యంలో వినతి పత్రం అందచేసారు,ఈ సందర్భంగా యం.పి.డి.ఓ గోవిందరావు మాట్లాడుతూ తప్పకుండా కొత్తగా ఎన్నికైన గ్రామపంచాయతి వార్డు సభ్యులకు గుర్తింపు కార్డులు శిక్షణ కార్యక్రమాలు పూర్తైన తర్వాత అందరికి అందచేస్తామని అన్నారు. కల్మూరి వెంకటేష్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పోయినపుడు వార్డు సభ్యులను గుర్తించుటకు వార్డు సభ్యులకు గుర్తింపు కార్డులు ఇస్తామని సానుకూలంగా స్పందించి మాకు తక్షణమే అందచేస్తమన్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేసారు,ఈ కార్యక్రమంలో కేతేపల్లి వార్డు సభ్యులు ఎ.అంజి.చింతకుంట ఆనందు.బాలయ్య.సుశాంతి.రేష్మ.బాగ్యమ్మ.కదిరపాడు ఎవల్లి బాస్కర్.బండపల్లి రములు.బాబు.అన్నారం వెంకటయ్య. గ్రామపంచాయతి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డి ని కలిసిన బీమ లక్ష్మణ్.

మేకార్తి దినపత్రిక మార్చి 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యునిగా నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు 2018 కంటెస్టు ఎమ్మెల్యే భీమ లక్ష్మణ్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు.
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన ఎన్నో సంవత్సరాలుగా అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, రాజ్యసభ సభ్యునిగా ఆయన పార్లమెంట్ వేదికగా రాష్ట్ర ప్రజల సమస్యలను బలంగా ప్రస్తావిస్తూ తెలంగాణ అభివృద్ధికి మరింత కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భీమ లక్ష్మణ్ ముదిరాజ్ వేం నరేందర్ రెడ్డి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# నిస్వార్థ సేవ.. పేద కుటుంబానికి అండ

**- యువనేత వంగ రాజేశ్వర్ రెడ్డి**



మేకార్తి దినపత్రిక మార్చి 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
యువనేతగా ఎదుగుతున్న సిద్దిపేట ప్రజల ఆశాకిరణం వంగ రాజేశ్వర్ రెడ్డి తన గొప్ప మనసును మరోసారి చాటుకున్నాడు.. పేదలకు సాయం చేయడానికి బంధుత్వాలు అక్కర్లేదని, మంచి మనసుంటే చాలు అని నిరూపించుకున్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన జేరిపోతుల ఎల్లవ్వ, భర్త రాములు గుండెపోటు గురై ఆస్పత్రి పాలయింది.. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్లవ్వ కుటుంబం లక్షలాది రూపాయలు ఖర్చు అయ్యే గుండెపోటు వంటి ఖరీదైన వ్యాధికి చికిత్స అంటే స్తోమత లేక తల్లడిల్లి పోయారు. ప్రైవేట్ వైద్యం చేయించుకోలేక ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి చికిత్స కొరకు లక్షల రూపాయల ఖర్చు అవుతుంది అని డాక్టర్లు తెలిపారు . గుండెపోటు అనేది అకస్మాత్తుగా వచ్చే ప్రాణాంతక పరిస్థితి. ప్రభుత్వం నుంచి లేదా దాతల నుంచి ఆర్థిక సాయం అందితే గాని చికిత్స అందని స్థితిలో ఎల్లవ్వ ప్రాణం కొట్టుమిట్టాడుతోంది.. ఎల్లవ్వ దీనావస్థను అదే గ్రామానికి చెందిన కుండే తిరుపతి (బీరన్న), సిద్దిపేట లో రాజకీయంగా దూసుకుపోతున్న వంగ రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఓ నిరుపేద కుటుంబానికి వచ్చిన ఆపదను చూసి చలించిన వంగ రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించారు. వ్యక్తిగతంగా కొంత తక్షణ ఆర్థిక సాయాన్ని అందించడమే కాకుండా, సిద్దిపేట ప్రజల క్షేమం కోరే బాధ్యతాయుత వ్యక్తిగా వెంటనే ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి మూడు లక్షల (3,00,000/-) ఎల్ఓసి మంజూరు చేయించారు. ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించిన మూడు లక్షల ఎల్ఓసి పత్రాన్ని చిన్నకోడురు కి వెళ్ళి స్వయంగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లవ్వ కుటుంబ సభ్యులు వంగ రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. సాయం చేయడానికి అధికార, ఆర్థిక, అంగ బలం ఉంటే సరిపోదని సాటి మనిషికి సాయం చేయాలన్న దయ గుణం ఉండాలని, అలాంటి నిస్వార్థ ప్రేమ, కరుణ, మానవత్వం కలిగిన మనిషి వంగ రాజేశ్వేర్ రెడ్డి అని స్థానికులు కొనియాడారు.

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి శిలా విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా

**- పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో...**



మేకార్తి దినపత్రిక మార్చి 6 గంభీరావుపేట మండల రిపోర్టర్
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో స్థానిక కేజీ టు పీజీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో లిశ్రీ సరస్వతి దేవి శిలా విగ్రహ ప్రతిష్ఠ మరియు నేత్రావిష్కరణ మహోత్సవంలి శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. 1976--77 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుల గారి సమక్షంలో వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ సరస్వతి దేవికి పూజలు నిర్వహించి, అనంతరం శిలా విగ్రహానికి ప్రతిష్ఠ మరియు నేత్రావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ విద్యాభ్యాసానికి పునాది వేసిన పాఠశాలకు కృతజ్ఞతాభావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణను అలవరచుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారికి తీర్థ ప్రసాద వితరణ చేయడం జరిగింది.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



మేకార్తి దినపత్రిక, మార్చి06 చందుర్తి మండల రిపోర్టర్.
ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే కార్యక్రమాన్ని నిర్వహించారు, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తో కలిసి చందుర్తి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వాసుపత్రిలో మెగా హెల్త్ క్యాంపు ను ప్రారంభించారు, కస్తూర్బా పాఠశాలలో కూడ బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు, అనంతరం గ్రామపంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ఇంకా మిగిలిన హామీలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు, నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి ఆర్టిసి, రేషన్ కార్డుల పంపిణీ తదితర వాటిని అందజేయడం జరిగిందన్నారు, మిగిలిన గ్యారెంటీలను కూడా అమలు చేస్తామన్నారు, వేములవాడ నియోజకవర్గానికి కేటాయించిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇంకా ఎక్కడ కేటాయించడం లేదన్నారు, ఈ పాఠశాలకు సరిపడా స్థలం అధికారులు సేకరిస్తున్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులిసత్యం, డి ఆర్ డి ఓ గీతా, తాసిల్దార్ భూపతి, ఎంపీడీవో రాధా, డిఎంహెచ్వో రజిత వైద్యాధికారి వేణుమాధవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ నాయకులు గోట్టే ప్రభాకర్, ముకుంద రెడ్డి,బొజ్జ మల్లేశం ,బత్తుల క్రాంతి ,అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నారులకు నాణ్యమైన పౌష్టికహారం అందించాలి...

- సర్పంచ్ మల్లు గారి పద్మ.





మేకార్తి దినపత్రిక మార్చి6 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ సూచించారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని నాలుగు అంగన్ వాడి సెంటర్లను పర్యవేక్షించారు. అంగన్ వాడి కేంద్రాలలోని వంటగదిలను పరిశీలించారు. సర్పంచ్ పద్మ మాట్లాడుతూ.. అంగన్ వాడి కేంద్రాలను గర్భిణీలు బాలింతలు పిల్లలు వినియోగించుకోవాలన్నారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే కోడిగుడ్లు బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని సక్రమంగా అందించాలని, టీచర్లు సమయపాలన పాటించాలని,సెంటర్లలో ఎమన్నా సమస్యలు తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు భాగ్యలక్ష్మి, శ్రావణి, రాధ, శోభారాణి ఆయాలు ఉన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి పట్టుచీర అందించిన సర్పంచ్ రాజబోయిన అర్చన...



మేకార్తి దినపత్రిక మార్చి 6 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన తొట్ల రజిత నర్సింలు యాదవ్ ల కూతురు పూజిత పెళ్ళికి గ్రామ సర్పంచ్ రాజ బోయిన అర్చన ఆంజనేయులు ఆడబిడ్డ పెళ్లికి పట్టుచీర అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొర్రె సుదర్శన్ వార్డు సభ్యులు నిమ్మల రమేష్ గౌడ్ నాయకులు రత్నాకర్ అనిల్ శ్రీనివాస్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి సొంతింటి కల నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం.

- ఇందిరమ్మ ఇండ్లలను ప్రారంభించిన జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక మార్చి 6సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



వీరన్న పేట గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన గృహప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ సొంత ఇల్లు అనేది పేదింటి కల, అలాంటి కలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎక్కడ రాజీలేకుండా ఒక్క ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తూ వారి ఇంటి పెద్ద కొడుకుగా ప్రజల మనసుల్లో చిరస్థానాన్ని సంపాదించుకున్నారని, రానున్న మరి కొద్ది రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను పేదలకు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, జనగామ నియోజకవర్గం లో ముఖ్యంగా చేర్యాల ప్రాంతానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు తీసుకువస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మంజే మల్లేశం, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రాకేష్ కృష్ణన్, సీనియర్ నాయకులు కాటన్ సంజీవయ్య,మాజీ సర్పంచి కొండపాక బిక్షపతి,గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెద్దింటి రాకేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు కొండాపురం మధు, పోకల పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం స్వపరిపాలన దినోత్సవం.

మేకార్తి దినపత్రిక మార్చి 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




జెడ్పిహెచ్ఎస్ పెద్దమ్మగడ్డ చేర్యాల పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవం మరియు ఎస్ఎస్సి విద్యార్థుల వీడుకోలు సమావేశపాఠశాల ప్రధానోపాధ్యాయులు వెలిదె సురేష్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేర్యాల మున్సిపాలిటీ చైర్మన్ ముస్త్యాల అరుణ బాల నరసయ్య మరియు విశిష్ట అతిథిగా మండల విద్యాశాఖ అధికారి బి నరేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా అరుణ బాల నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమకంటూ ఒక జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, ఆ లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేయాలని, ఎన్ని కష్టాలు వచ్చినా లక్ష్యసాధనలో సఫలీకృతం కావాలని, ప్రస్తుతం మీకున్న లక్ష్యం ఎస్ఎస్సి లో 550 పై మార్కులు సంపాదించాలని అందుకు మా అందరి సహాయకారాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా జిల్లా విద్యాశాఖ అధికారిగా జిల్లా కలెక్టర్ గా విద్యార్థులు ప్రవర్తించిన తీరు చాలా బాగుందని వారిలో ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులను చైర్మన్ ముస్త్యాల అరుణ బాల నర్సయ్య మరియు మండల విద్యాశాఖ అధికారి నరేందర్ చేతుల మీదుగా అందివ్వడం జరిగినది. మండల విద్యాశాఖ అధికారి బి నరేందర్ మాట్లాడుతూ సాన పట్టనిదే రాయి వజ్రంగా మారదని అందుకు ఉపాధ్యాయుల కృషితో పాటు విద్యార్థులు కూడా నిరంతరం కష్టపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి క్లాస్ టీచర్ డి రాకేష్ రెడ్డి 9వ తరగతి క్లాస్ టీచర్ పి శ్రీకాంత్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాగమణి , రాధిక , శ్రీనివాస్ , కనకా రెడ్డి , గోవిందరాజు , నరసింహులు , కిషన్ , జూనియర్ అసిస్టెంట్ జ్యోతి , కనకయ్య మొదలగువారు పాల్గొన్నారు.

# "సోల్జర్ కి గన్ను... స్టూడెంట్ కి పెన్ను" నినాదంతో 'సరస్వతీ కటాక్షం' కార్యక్రమం విజయవంతం

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 06



జిల్లా పరిషత్ పాఠశాల బొమ్మకల్, జ్యోతిరావు పూలే భూపతిపూర్, సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అలుగునూర్, కేజీబీవీ గర్రెపెల్లి, జిల్లా పరిషత్ పాఠశాల గర్రెపెల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి స్టూడెంట్స్ కి 1150 పెన్నులు పంచడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పెన్నుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. "సోల్జర్ కి గన్ను... స్టూడెంట్ కి పెన్ను" అనే స్ఫూర్తిదాయక నినాదంతో తెలంగాణ శ్రీనివాస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో 'సరస్వతీ కటాక్షం' పేరుతో ఈ కార్యక్రమం జరిగింది. చిలుకూరి బాలాజీ సుందరేశ్వర శివాలయం ప్రధాన అర్చకులు శ్రీ సురేష్ ఆత్మారాం మహరాజ్ గారి సత్సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులకు పెన్నులను అందజేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీనివాస్ సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఇజ్జగిరి శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# పదవి లేకున్నా ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మధ్య ఉంటా.

- 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంచర్ల శివకుమార్



మేకర్తి దినపత్రిక మార్చ్ 06 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పదవి ఉన్నా లేకున్నా నా వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని, ప్రజలే నా దేవుళ్ళని వారికి ఎలాంటి ఆపతి వచ్చినా నాకు తెలియజేస్తే క్షణాల్లో స్పందిస్తానని కంచర్ల శివకుమార్ తెలిపారు. శుక్రవారం రోజున 17 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంచర్ల శివకుమార్ వార్డు ఆఫీసర్ చంద్రయ్యతో కలిసి వార్డులో ఉన్నటువంటి సమస్యలపై ఆఫీసర్ చంద్రయ్యకు తెలియజేశారు. అనంతరం వార్డులో తిరుగుతూ వార్డులో ఉన్నటువంటి సమస్యలపై వార్డు ఆఫీసర్ చంద్రయ్యకు కంచర్ల శివకుమార్ వివరించారు. ఈ సందర్భంగా కంచర్ల శివకుమార్ మాట్లాడుతూ,జీవితంలో గెలుపు, ఓటములు సాధ్యమని ప్రజలు ఇచ్చిన తీర్పును శిరస్సు వంచి అంగీకరిస్తానని కంచర్ల శివకుమార్ తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం రాత్రినక, పగలనక కష్టపడి పని చేస్తానని కంచర్ల శివకుమార్ తెలిపారు. వార్డు ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన తన దృష్టికి తెస్తే తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంచర్ల శివకుమార్ తెలిపారు. శివకుమార్ వెంట వార్డు ప్రజలు ఉన్నారు.

# అంతర్గాం మండలం నూకంబికా అమ్మవారి ఆలయంలో మనాలి ఠాకూర్ ప్రత్యేక పూజలు



మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 06

రామగుండం శాసనసభ్యులు గౌరవనీయులు మీా రాజ్ ఠాకూర్ గారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ గారు ఈ రోజు అంతర్గాం మండలంలోని శ్రీ శ్రీ శ్రీ నూకంబికా అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. శంకష్ట షాదుర్థశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో వారు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ గారు ఆలయంలో భక్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి, ప్రాంత ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి భక్తులతో ముచ్చటించారు. అలాగే త్వరలో నిర్వహించనున్న శ్రీ నూకంబికా అమ్మవారి జాతర సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులకు మరియు సంబంధిత అధికారులకు సూచించారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున శుభ్రత, తాగునీరు, భద్రత వంటి ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం



మేకార్తి దినపత్రిక, మర్చి 06 చందుర్తి మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు డిమాండ్ చేశారు. పేద మరియు మధ్య తరగతి కుటుంబాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. అయితే చాలా కాలంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనేక కాలేజీలు ఫీజులు చెల్లించలేదని చెప్పి విద్యార్థులను పరీక్షలకు అనుమతించకపోవడం, సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ గడ్డం నరేష్, జిల్లా అధ్యక్షురాలు నాగారం కొమురవ్వ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మారావేణి మహేష్, వేములవాడ టౌన్ అధ్యక్షురాలు చందనగిరి అఖిల, అర్బన్ అధ్యక్షురాలు మ్యాన సుమ, చొక్కాల నిరంజని తదితరులు పాల్గొన్నారు.

# రామరెడ్డి మండలం గొల్లపల్లి గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

**- ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు**

**- విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి**

మేకార్తిదినపత్రిక

రామిరెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు మెరుగు లక్ష్మీ, రాజయ్యలు నిర్మించుకుంటున్న ఇంటి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి, నిర్మాణం పనులు నాణ్యతగా, త్వరితగతిన పూర్తి చేయాలని, ఉగాది లోగా ప్రారంభోత్సవం నకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. అనంతరం గొల్లపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పాఠశాలలోని వంటగదిని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రాగి జావా అందిస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ



సందర్భంగా పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల పై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందించి అవసరమైన సూచనలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో లెక్కలు చేయించి, ఇంగ్లీష్ పాఠాలను చదివించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని మంచి ప్రతిభ కనబర్చినందుకు కలెక్టర్ వారిని అభినందించారు. విద్యార్థులు పాఠాలను బాగా అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు విద్యార్థులలో అభ్యాస నైపుణ్యాలను మరింతగా పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, తహసిల్దార్, పి.డి. హౌసింగ్ విజయపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.



మేకార్తి దినపత్రిక మార్చి 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణ కేంద్రంలోని వరుణ్ వేష్ గార్డెన్స్ లో జరిగిన కొమురవెల్లి మండలం మరిముచ్చల గ్రామ మాజీ సర్పంచ్ బోడుగం కృష్ణ రెడ్డి కుమారుడి వివాహానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పుడు ధ్రువపత్రాలతో సీఈఓగా చలామణి

**- చర్యల కోసం నేషనల్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు**

**- కమిషన్ సంగతి తేల్చారు సరే.... దీని మాటేంటి**

**- కల్లూరు విశాల సహకార సంఘంలో సంచలనం...**

**- రికార్డుల్లో పేరు లేనివాడు బాధ్యతలు ఎలా చేపట్టాడు...?**

**- తీర్మానాలు, ఆడిట్ రిపోర్టులు, సర్వీస్ రిజిస్టర్‌పై తీవ్ర అనుమానాలు....**

**- జిల్లా అధికారుల తక్షణ జోక్యం అవసరం**

**- మాజీ సొసైటీ డైరెక్టర్ కిష్టం శెట్టి నరసింహారావు**

మేకార్తిదినపత్రిక

ధాన్యం కమిషన్ సంగతి తేల్చారు సరే అక్రమంగా సీఈవో గా చలామణి అవుతున్న వ్యక్తిపై మాత్రం చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీస్తున్న విశాల సహకార పరపతి సంఘం మాజీ డైరెక్టర్ కిష్టంశెట్టి నరసింహారావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విశాల సహకార పర్పస్ సంఘం లో అక్రమంగా చలామణువుతున్న సీఈఓ కు కొమ్ము కాసింది ఎవరు...? ఎందుకు నిగ్గు తెల్చడం లేదు దీనిపై కూడా సమగ్ర విచారణ జరపాలని అడుగుతున్న మాజీ సొసైటీ డైరెక్టర్ కిష్టం శెట్టి నరసింహారావు. సంబంధిత అధికారుల నుండి సరియైన విచారణ జరగటం లేదని నేషనల్ గ్రీవెన్స్ ఆశ్రయించిన కృష్ణశీశెట్టి దీనిపై స్పందించిన నేషనల్ గ్రీవెన్స్ తెలంగాణ ప్రభుత్వంకు, సంబంధిత సహకార శాఖకు జిల్లా కలెక్టర్ కు, తగిన విచారణ నిమిత్తము ఆదేశాలు జారీ చేసిన సంఘటన వెలుగు చూసింది. చర్యలు తీసుకోకపోవడంలో సర్వత్ర విమర్శలు వెళ్ళువెత్తుతున్నాయి. కల్లూరు విశాల సహకార పరపతి సంఘంలో సీఈఓగా వ్యవహరిస్తున్న బీరవెల్లి శ్రీనివాసరావు నియామకం, హోదా, ప్రమోషన్ వ్యవహారం పై తీవ్ర వివాదం నెలకొంది. తప్పుడు ధ్రువపత్రాలతో ఆయన సీఈఓగా చలామణి అవుతున్నారని ఆరోపిస్తూ, సంబంధిత రికార్డులన్నింటినీ స్వాధీనం చేసుకుని సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కిష్టంశెట్టి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సహకార శాఖకు 11 ఏప్రియల్ 2024 న గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేయగా, 7 నవంబర్ 2024 న విచారణ అధికారి ఉషారాణి సంఘంలో పరిశీలన చేపట్టారు. అయితే విచారణలో పలు కీలక అంశాలు పట్టించుకోలేదని ఫిర్యాదుదారు ఆరోపిస్తున్నారు. నేను క్లర్క్‌గా మాత్రమే చేరాను సంఘ సీఈఓగా వ్యవహరిస్తున్న బీరవెల్లి శ్రీనివాసరావు తన లిఖిత పూర్వక వాంగ్మూలంలో 2006 లో క్లర్క్‌గా మాత్రమే చేరాను, సబ్ స్టాఫ్‌గా పనిచేయలేదని పేర్కొన్నట్లు సమాచారం. కానీ ఆడిట్ రిపోర్టులు, బ్యాంక్ త్రైమాసిక తనిఖీ నివేదికల్లో ఆయనను సబ్ స్టాఫ్ గా చూపినట్టు ఆధారాలు ఉన్నాయి. తీర్మానాల్లో పేరు లేదు, ప్రమోషన్ ఎంట్రీ లేదు జీ.ఓ.ఎంఎస్. నెం.151 ప్రకారం సంఘంలో ఎం.వి.ఆర్.బి.చారి సీఈఓగా, పి.పుల్లారావు స్టాఫ్ అసిస్టెంట్‌గా మాత్రమే తీర్మానాల్లో నమోదు చేసినట్టు తెలుస్తోంది. బీరవెల్లి శ్రీనివాసరావు పేరు ఎక్కడా స్టాఫ్ అసిస్టెంట్ గానీ, ప్రమోషన్ పొందిన ఉద్యోగిగా గానీ నమోదు కాలేదని ఫిర్యాదు దారు పేర్కొన్నారు.




31 మార్చ్ 2021న జరిగిన తీర్మానంలో సీఈఓ బాధ్యతలు అప్పగించడం మాత్రమే ఉందని, కానీ సీఈఓగా ప్రమోషన్ అని ఎక్కడా నమోదు కాలేదని ఆరోపిస్తున్నారు. సర్వీస్ రిజిస్టర్‌లో కూడా ప్రమోషన్ ఎంట్రీ లేనట్టు తెలిపారు. అంతేకాకుండా, తీర్మానం పుస్తకంలో చివరలో వేరే చేతి రాతతో పదాలు ఇరికించి రాసినట్లు అనుమానం వ్యక్తమవుతోందనీ కిష్టశీ శెట్టి తెలిపారు. విచారణలో కీలక రికార్డులు పరిగణనలోకి తీసుకోలేదా అన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి...? ఫిర్యాదు మేరకు జరిగిన విచారణలో పూర్వ సీఈఓ వాంగ్మూలం తీసుకోలేదని పాలకవర్గ తీర్మానాలు పరిశీలించలేదని జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు చూడలేదని వార్షిక ఆడిట్ రిపోర్టులు, బ్యాంక్ మూడు నెలల ఇన్స్పెక్షన్ నివేదికలు పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ఇన్ని ఆధారాలు ఉన్నప్పటికీ సరియైన సాక్ష్యాలు లేవు అంటూ విచారణ ముగించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆడిటర్‌గా ఉన్న సమయంలో ధ్రువీకరణ ఎలా...? విచారణ అధికారి గతంలో 2018-19 ఆర్థిక సంవత్సరంలో అదే సంఘానికి ఆడిటర్‌గా పనిచేసినట్టు సమాచారం. ఆ సమయంలో బీరవెల్లి శ్రీనివాసరావును సబ్ స్టాఫ్‌గా ధ్రువీకరించినట్టు ఆధారాలు ఉన్నాయి. దేని ఆధారంగా ధ్రువీకరించారు అన్న ప్రశ్నకు సమాధానం లేదని ఫిర్యాదుదారు ప్రశ్నిస్తున్నారు. రికార్డులన్నీ స్వాధీనం చేసుకోవాలి, తీర్మానం పుస్తకం, క్యాష్ వోచర్లు, ఆడిట్ రిపోర్టులు, సర్వీస్ రిజిస్టర్, బ్యాంక్ తనిఖీ నివేదికలు తదితర పత్రాలన్నిటినీ జిల్లా సహకార అధికారి స్వాధీనం చేసుకుని సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. రికార్డుల్లో లేని హోదాతో సీఈఓగా వ్యవహరించడం చట్ట విరుద్ధం : సభ్యుల నమ్మకాన్ని ద్రోహం చేసిన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి అని ఫిర్యాదుదారు ప్రభుత్వాన్ని కోరారు. నేషనల్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం కల్లూరు సహకార వర్గాల్లో సంచలనంగా మారింది. ఎట్టకేలకు చేసిన అక్రమాలలో ఒకటైన బయటపడిందని అధికారులను అభినందిస్తూ ధాన్యం కమిషన్ సంగతి సరే అక్రమార్గంలో అధికారిగా సీఈఓ గా అక్రమార్గములలో చలామణి అవుతున్న సంగతి ఇంకా తేలలేదా అంటూ ప్రజలు నవ్వుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మేము చేసిన పోరాటం ఫలించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ అక్రమ సీఈఓ సంగతి వెలుగులోకి తెస్తామని కిష్టం శెట్టి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పారదర్శక విచారణ చేపట్టి నిజాలు వెలికితీయాలనే డిమాండ్ జోరందుకుంది. ధాన్యం కమిషన్ సంగతి తేల్చిన అధికార యంత్రాంగం తప్పుడు పత్రాలతో అక్రమంగా సీఈఓ గా చలామణి అవుతున్న వ్యక్తిపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# క్రికెట్ కిట్ అందజేత.



మేకార్తి దినపత్రిక మార్చి 6 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిద్దిపేటలోని 19 వార్డులో గల చిన్ని యూత్ కి క్రికెట్ కిట్ కావాలని ఎర్ర మహేందర్ ని అడగగా తన సొంత డబ్బులతో చిన్ని యూత్ కి క్రికెట్ కిట్ ను పూజల గోపికృష్ణ మరియు బి జె ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర మహేందర్ చేతుల మీదుగా క్రికెట్ కిట్ ను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నలువాల పుష్పలత - రవీందర్ ఆధ్వర్యంలో 40 వ డివిజన్ లో రేపు ఉచిత మెడికల్ క్యాంపు

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి. మార్చ్ 06.

రేపు అనగా 07-03-2026 శనివారం ఉదయం 10 గం॥ నుండి సా॥ 4-00 వరకు ఝండా చౌరస్తా, ఫకీర్‌వాడ, కట్టారాశీపూర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుంది ఈ క్యాంప్ లో వివిధ రకాల డాక్టర్స్ గ్యనాకలోజిస్ట్స్ , డెంటల్ , జనరల్ మెడిసిన్ , పెడియాట్రిషియన్ , ఆర్థోపెడిక్స్ ,ఒప్తాల్మలజీ అన్ని రకాల డాక్టర్స్ అందుబాటులో ఉంటారు.. వివిధ రకాల బ్లడ్ టెస్టులు కూడా నిర్వహించడం జరుగుతుంది..కావున ప్రతి ఒక్కరు ఆధార్ కార్డ్స్ జిరాక్స్ కాపీస్ మీ వెంట తీసుకుని రాగలరు .. ప్రతి ఒక్కరు ఈ క్యాంప్ కి హాజరై క్యాంప్ ను సద్వినియోగం చేసుకోగలరు మీ నలువాల పుష్పలత-రవీందర్ కార్పోరేటర్

## ఆదర్శ పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు ప్యాడ్స్ పంపిణీ...

**- సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో...**




మేకార్తిదినపత్రిక మార్చి6 గంభీరావుపేటమండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఆదర్శ పాఠశాల లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థి విద్యార్థినీలకు పెన్నులు ప్యాడు పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకోవాలని పాఠశాల పేరు నిలబెట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి తో పాటు మాజీ ఏఎంసిచైర్మన్ హనుమంత రెడ్డి మాజీ డైరెక్టర్ రాజిరెడ్డి గ్రామ శాఖ టిఆర్ఎస్ అధ్యక్షులు వేణు వార్డ్ మెంబర్ స్వామివిద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక....





మేకార్తి దినపత్రిక మార్చి 6 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల ప్రణాళిక సందర్భంగా కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మొదటి రోజు లో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి గారి ఆధ్వర్యంలో "క్లీన్ అండ్ గ్రీన్ " కార్యక్రమంలో కళాశాల ఆవరణంలో ఉన్న చెత్త మొక్కలను, పిచ్చి మొక్కలను వెరీ పారేశారు. తదనంతరం పరిసరాలను శుభ్రం చేసి,మొక్కలను నాటడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలను నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని విద్యార్థుల చేత ప్రిన్సిపాల్ గారు ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా కళాశాలలో సిసిఈ వారి ఆదేశానుసారంగా ప్రిన్సిపల్ గారు కళాశాలలో ఆవరణ పరిశుభ్రత కు మరియు ఫర్నిచర్,ఎలక్ట్రిసిటీ రిపేర్, ఈ వేస్టేజ్, మరియు ఓల్డ్ ఫైల్స్ నిర్మూలన,మొదలగు అంశాలపై వివిధ కమిటీలను కళాశాల వైస్ ప్రిన్సిపల్,మరియు ఐ క్యూఏసి కోఆర్డినేటర్ గార్ల సమక్షంలో వివిధ కమిటీలను అధ్యాపకులకు కేటాయించారు. ఈరోజు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్పిఓ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పాల్గొన్నారు. అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక..

**- ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక.**
**- పురపాలక సంఘాలలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక**

మేకార్తిదినపత్రిక
ప్రతిజ్ఞ అనే నేను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మార్చి 6, 2026 నుండి మార్చి 15, 2026 వరకు పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి మునిసిపాలిటీ చేపడుతున్న అన్ని కార్యక్రమాలలో పాల్గొంటానని మరియు మనసా, వాచా, కర్మణా నా వంతుగా మునిసిపాలిటీ యొక్క అభివృద్ధికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక (99 డేస్ యాక్షన్ ప్లాన్ )పై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏ.సి.ఎల్.బి. మధుమోహన్, ఆర్డీఓ వీణ, సబ్ కలెక్టర్లు, ఆర్‌డీవోలు, జిల్లా పంచాయతీ అధికారి ( డి.పి. ఓ.), జడ్పీ సీఈఓ, డి.డబ్ల్యు.ఓ. ఐడీఓసీ నుండి అన్ని ఎంఎస్‌వోలు, డీఎల్‌పీవోలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు ఎంసీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తూ, సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు సూచించారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గుర్తించిన పది ప్రధాన అంశాలలో "అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పర్యావరణ పరిశుభ్రత , ఫైల్ క్లియరెన్స్" కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ ద్వారా ప్రత్యేకంగా చేపట్టాలని పేర్కొన్నారు.మార్చి 6 నుండి మార్చి 15 వరకు ఈ కార్యక్రమాన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేకంగా నిర్వహించనున్న నేపథ్యం లో మొదటి రోజు మున్సిపాలిటీల పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, లాంఛనంగా



ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. అలాగే మున్సిపల్ స్థాయిలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రముఖులు , ప్రజల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడం, 99 రోజుల ప్రణాళిక లక్ష్యాలు , రోజువారీ కార్యక్రమాలను వివరించడం, ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొనే అధికారులు , ప్రజలందరూ ఈ కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు.మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మార్చి 6 నుండి మార్చి 15, 2026 వరకు ఏకకాలంలో పరిశుభ్రత డ్రైవ్ పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, మున్సిపల్ కమిషనర్లు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించాలన్నారు.శిక్షణా కార్యక్రమం 99 రోజుల కార్యక్రమ లక్ష్యాలు, అమలు విధానంపై అవగాహన కల్పించేందుకు: మార్చి 12, 2026న జిల్లాలో శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని, ఇందులో ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులు సర్పంచ్‌లు, చైర్‌పర్సన్‌లు, వార్డు మెంబర్లు పాల్గొనాలని, ఈ శిక్షణలో ప్రభుత్వ పథకాలు , ప్రజా పాలన -- ప్రగతి ప్రాణిక కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎంహెచ్ఓ కు ఎన్.హెచ్.ఎం.కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ జేఏసీ జిల్లా నాయకులు సన్మానం..



మేకార్తిదినపత్రిక
కామారెడ్డి డిఎంహెచ్వో డాక్టర్ డి రవీందర్ గౌడ్ ని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ జేఏసీ జిల్లా నాయకులు జిల్లా ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుమన్ డిఎంహెచ్ఓ ని కలిసి సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా ఎన్.హెచ్.ఎం లు కామారెడ్డి జిల్లాలో 530 కి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలియ చేస్తూ ఔట్సోర్సింగ్ లో పనిచేసే ఉద్యోగస్తులకి గత 6 నెలల నుంచి జీతాలు రావడం లేదని తెలియజేయడం జరిగింది. డిఎంహెచ్ఓ సానుకూలంగా స్పందిస్తూ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ తో మాట్లాడి మీ సమస్యను పరిష్కరించే దిశగా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, ఎన్.హెచ్.ఎం. జేఏసీ జనరల్ సెక్రెటరీ పద్మజ జాయింట్ సెక్రెటరీ రాజు ఆర్గనైజింగ్ సెక్రెటరీ అశ్విని జిల్లా కోఆర్డినేటర్ సాయి కల్యాణ్ ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యధాతధంగా కొనసాగించాలి జాజిరి శ్రీనివాస్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి

మేకార్తిదినపత్రిక
పెనుబల్లి మండలం మండల పాడు గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పనులను గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు అక్కడ పనిచేస్తున్న కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ ఉపాదాని కూలీలకు ఒక చట్టబద్ధమైన హక్కును కల్పించిందన్నారు ప్రజలు పని కావాలని కోరితే ప్రభుత్వం పని కల్పించాలి లేదంటే పరిహారం చెల్లించాలనే హక్కు పాత చట్టంలో ఉందని గుర్తు చేశారు మోడీ కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీఆర్ఏఎం జీ లో పని హక్కు లేదని తెలిపారు. అది కేంద్రం "దయాదాక్షిణ్యం' గా



మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు వ్యవసాయ సీజన్లో 60 రోజులపాటు పనిని నిషేధించారని ఇది ఉపాధి హామీ భద్రతకు పూర్తి విరుద్ధమని విమర్శించారు 125 రోజులు పని కల్పిస్తామని వాగ్దానం పెద్ద అబద్ధం అన్నారు ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న రాష్ట్రాలను 40% భరించాలని కేంద్రం 60% భరిస్తుందని కొత్త పథకాలు పెట్టడం పేదలకు పని లేకుండా చేయడమేనని ఆయన అన్నారు అనేక రాష్ట్రాలు సంక్షేమ పథకాలకు వారిచ్చిన హామీలకు బడ్జెట్ లేక ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు రాష్ట్రాలపై భారం మోపడం అన్యాయం అన్నారు గత ఐదు వారాలుగా కూలి డబ్బులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలన్నారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ ఉదయం ఫోటో సాయంత్రం ఫోటో విధానాన్ని రద్దు చేయాలన్నారు పని ప్రదేశాల్లో త్రాగునీరు టెంటు మెడికల్ కిట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు వికసిప్ భారత్ – జి రామ్ జి 2025 /197 బిల్లును రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కమిటీ సభ్యులు కువారపు లక్ష్మణరావు గ్రామ కమిటీ దాసరి కృష్ణకుమారి పింగిలి మణి ఎక్కిరాల సుశీలమ్మ ఇడుపులపాటి వెంకటమ్మ దవికమళ్ళ ఇందిరమ్మ కొరకప్పు పాప తడికమల చిన్న సత్యం నల్లగట్ల నాగేశ్వరరావు కొరకోపు ఆదాం సరోజినీ సునీత తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో బి పాజిటివ్ రక్తం అందజేత..

**- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

మేకార్తిదినపత్రిక
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఇంతియాజ్ (43) కు ఆపరేషన్ నిమిత్తమై బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవాదళ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణ సహకారంతో బి పాజిటివ్ రక్తాన్ని రక్తదాత నర్సయ్య సకాలంలో రక్తాన్ని



అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరంగా కృషి చేస్తున్నామని, రక్తదాతలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.రక్తదాత నర్సయ్య, సేవాదళ్ అధ్యక్షులు సాయి కృష్ణ కు అభినందనలు తెలియజేశారు.

# అర్ధరాత్రి ఎస్టి మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం

**- నిందితులను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబ సభ్యులు**

మేకార్తిదినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం మావిళ్ళపల్లి గ్రామంలో ఎస్టి మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చేసిన ఘటన అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మావిళ్ళపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయం వద్ద నాటక ప్రదర్శన ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. నాటకం చూసే సమయంలో బాధిత బాలికకు దాహం వేయడంతో ఆలయ సమీపంలోని తన ఇంటి నుంచి నీళ్లు తీసుకురమ్మని కుటుంబ సభ్యులు పంపించారు. ఈ సమయంలో గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బాలికను ఎత్తుకెళ్లి నోరు మూసి సమీపంలో ఉన్న ఒక టెంట్ హౌస్ రేకుల షెడ్డులోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో నిందితుల్లో ఒకరు ముగ్గురు పిల్లలు తండ్రి, వివాహితుడని, అందులో ఒకరు బల్మూరు మండలంలోని సింగల్ విండో బ్యాంకులో ఉద్యోగిగా పని చేస్తున్నట్లు తెలిపారు. రాధిక బాలిక కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ పాపను అపురూపంగా పెంచుకున్నామని చిత్రహింసలకు




గురిచేసి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు బాధిత బాలిక తెలకపల్లి ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకొని నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు ప్రభుత్వాన్ని మరియు అధికారులను కోరుతున్నారు.

# మొక్క జొన్న రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి..

**- రైతు భరోసా డబ్బులు వెంటనే బ్యాంకు ఖాతాలో జమ చేయాలి**
**- రైతు సంఘం జిల్లా కార్యదర్శి దశరథ్ డిమాండ్**

మేకార్తిదినపత్రిక
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం వజ్జపల్లి గ్రామంలో రైతులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు మరియు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పబ్బ దశరథం వజపల్లి గ్రామ సర్పంచ్ రాధాబాయి శ్యామరావు ఎర్రం స్వామి, నాగేష్, గజే చిన్నన్న



శివ, సాయిలు, లింగాల సాయిలు జగ్గా రాములు, సాకలి మైపాల్ తదితరులు పాల్గొన్నారు మార్చు 15 లోపల బకాయిలు చెల్లించకుంటే హైవే రోడ్డుపైన ధర్నాకు దిగుతామని అన్నారు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే ధర్నా ఉధృతం అవుతుందని రైతు సంఘం తరపున రైతుల తరపున రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడారు.

# అచ్చంపేట నియోజకవర్గం శాంతికి ప్రతిరూపం... డి.ఎస్పి

**- ప్రేమ అనురాగాలు, ఆప్యాయతతో పండుగలు జరుపుకోవాలని సూచన**

మేకార్తిదినపత్రిక
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో డీఎస్పీ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశాన్ని వివిధ కుల పెద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ప్రాంతం శాంతికి ప్రతిరూపమని అన్నారు. ఒకే నెలలో రంజాన్ మరియు ఉగాది, రామనవమి పండుగలు వస్తున్నాయని ఈ సందర్భంగా ఎలాంటి అల్లర్లు జరగకుండా ఒకరినొకరు ప్రేమ అనురాగాలతో ఆప్యాయతలతో పండుగలను జరుపుకోవాలని డిఎస్పి సూచించారు. కార్యక్రమంలో సిఐ నాగరాజు, ఎస్సై సద్దాం హుస్సేన్, వివిధ కుల పెద్దలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నల్లమల్ల అడవిలో అర్ధరాత్రి కనువిందు చేసిన పులి

**- ఫర్హాబాద్ చౌరస్తా సమీపంలో అరుదైన దృశ్యం**

మేకార్తిదినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా దట్టమైన నల్లమల్ల అటవీ ప్రాంతంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వు పరిధిలోని ఫర్హాబాద్ చౌరస్తా సమీపంలో నిన్న రాత్రి అరుదైన దృశ్యం సాక్షాత్కరించింది. నిన్న సెలవు దినం కావడంతో పర్యాటకులకు అర్ధరాత్రి పులి



కనిపించడంతో పర్యాటకులు ఫోటోలు తీసి మురిసిపోయి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉన్న డిఎఫ్ఓ రోహిత్ గోపిడి చేసిన కృషి వల్లనే నల్లమల్ల అడవి ప్రాంతంలో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందంటూ అటవీశాఖ సిబ్బంది ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సెలవు దినం రోజున రాత్రి సమయంలో పులి కనిపించడం వల్ల పర్యాటకులు రెట్టింపు ఆనందంతో ఉన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com